క్లుప్తంగా

వివాహ వేడుకలకు హాజరైన స్పీకర్



నరేశ్, జోత్స్న వివాహవేడుకలో స్పీకర్ ప్రసాద్

మర్పల్లి: మర్పల్లి మండలం కోట మర్పల్లి గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరయ్యారు. గ్రామానికి చెందిన ఏపీఎం నరేష్, జోత్స్నల వివాహవేడుకలు ఆదివారం నిర్వహించారు. స్పీకర్ ప్రసాద్ వేడుకలకు హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.కృష్ణారెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జి.మల్లేషయాదవ్, రాములుయాదవ్, రఘుపతిరెడ్డి, రాజు, సర్పంచ్, సురేష్, ఎంపీటీసీ సురేశ్,లడ్డు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్యులు

దుద్యాల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అల్లాఖాన్‌పల్లి గ్రామంలో కార్మికులకు ప్రత్యేక వైద్య పరీక్షలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షల నిర్వాహకులు ల్యాబ్ టెక్నీషియన్ లత మాట్లాడారు. లేబర్ కార్డులు కలిగిన వారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. రెండు గ్రామాల్లో కలిపి 10 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సహాయకులు ఆనంద్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి



విరాళం అందజేస్తున్న గట్యానాయక్

పరిగి: మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్యానాయక్ పేర్కొన్నారు. ఖుదావన్‌పూర్‌లో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం ఆయన రూ.30వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహనీయుల అడుగుజాడలో నడుచుకోవాలన్నారు. అంబేడ్కర్ అందరివాడని దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప యోధుడన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న, గోవింద్‌నాయక్, రవీందర్, హరినాయక్, గణేష్, ఆనంద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి



కుల్కచర్ల చౌరస్తా నుంచి బయలుదేరుతున్న గిరిజన సంఘాల నేతలు

కుల్కచర్ల: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. గోర్ సీక్వాడీ, గోర్ మఠావ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కులకచర్ల, చౌడాపూర్ మండలాలనుంచి గిరిజనులు భారీగా సంగారెడ్డి జిల్లా గుడితండాకు బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాయక్, టీజీయుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్యానాయక్‌లు మాట్లాడారు. గిరిజన యువకులు సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేందుకు గోర్ సీక్వాడీ, గోర్ మఠావ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గాంగ్యానాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, రాజు నాయక్, జాను, దేవుజానాయక్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కేశంపేట: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బైండ్ల నర్సమ్మ మృతి చెందింది. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం గ్రామానికి చెందిన కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ రూ.5వేల ఆర్థిక సహాయంను ఆదివారం అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కంచుకోట దశరథ, శ్రీనివాస్, మహమ్మద్, శ్రీశైలం, సురేశ్, భాస్కర్, ఆసిఫ్, శ్రీకాంత్, వంశీ, అరవింద్ పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

- డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు
- ఓటు నమోదుపై అవగాహన



దోమ: బాస్‌పల్లిలో ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న నర్సింహులు తదితరులు

దోమ: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు తెలిపారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బాస్‌పల్లి గ్రామంలో ఓటరు నమోదుపై ఎంపీడీఓ మహేశ్‌బాబుతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి యువతి, యువకుడు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఏదైన ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలిపేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. నూతన ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫామ్-6, అక్టోబర్ 29న విడుదల చేసిన ఓటరు ముసాయిదాలో అభ్యంతరాల కోసం ఫారం-7, సవరణల కోసం ఫారం-8తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్, జూనియర్ అసిస్టెంట్ సరిత, పంచాయతీ కార్యదర్శులు మీనా, రవి, ఫీల్డ్‌అసిస్టెంట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు స్పందన కరువు..

దుద్యాల్: మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఓటరు నమోదు ప్రత్యేక డ్రైవ్‌కు స్పందన కరువైంది. శనివారం, ఆదివారం రెండు రోజులుగా గ్రామంలో నూతన ఓటరు నమోదుకు అవకాశం కల్పిస్తూ బూత్ లెవల్ అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ నూతన ఓటరుకు ఒకటే దరఖాస్తు వచ్చిందని బీఎల్‌ఓలు లాలాప్ప, వెంకటమ్మలు తెలిపారు.



దుద్యాల్: పోలేపల్లిలో ప్రత్యేక డ్రైవ్‌లో బీఎల్‌ఓలు

ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

- తొలగించాలని ఫిర్యాదు
- పట్టించుకోని అధికారులు

తాండూరు రూరల్: మండల పరిధిలోని కోత్లాపూర్ గ్రామంలో ఇళ్లమధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని అనేక సార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు ఆవైపు ఆడుకునేటప్పుడు ఏదైన ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



కోత్లాపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను చూపిస్తున్న స్థానికుడు

సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం



తాండూరు: రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాండూరు: యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్‌స్కూల్‌ను తాండూరు నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హబీబ్‌లాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్ మాట్లాడారు. విద్యాపరంగా వెనుకబడిన తాండూరు ప్రాంతానికి ఇంటిగ్రెటేడ్ స్కూల్‌ను ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కౌన్సిలర్లు ప్రవీణ్‌గౌడ్, వెంకన్నగౌడ్, నాయకులు అబ్దుల్ రవూఫ్, సురేందర్‌రెడ్డి, అజయ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



యాలాలలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యాలాలలో..

యాలాల: తాండూరు నియోజకవర్గానికి సమీకృత గురుకుల పాఠశాలను మంజూరు చేయడంతో యాలాల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ సర్కారు హామీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భీమప్ప, కోఆప్షన్ మాజీ సభ్యులు అక్బర్‌బాబా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అమృతప్ప, నాయకులు జిలానీ, రఫీక్, కేఎస్ఎస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో కమ్మదనం క్రికెట్ అకాడమీ విద్యార్థినులు సత్తా చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆదివారం ప్రిన్సిపాల్ విద్యుల్లత అభినందించారు. ఖమ్మం జిల్లా బాలికల గురుకుల పాఠశాలకు చెందిన గ్రీష్మ, మనీషా, గౌరీమంజరి, ప్రణవి కమ్మదనం గురుకుల పాఠశాలలోని క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటూ ఇక్కడే చదువుకుంటున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 22 వరకు గుంటూరులోని ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జట్లు తలపడగా.. అండర్-15 విభాగంలో తెలంగాణ జట్టు తరఫున గ్రీష్మ(కెప్టెన్, కీపర్, బాట్స్ ఉమెన్), మనీషా(బ్యాట్ ఉమెన్), గౌరీమంజరి(బౌలర్, ప్రణవి(స్పిన్నర్) బరిలోకి దిగారు. ఈ పోటీలలో ప్రతిభను కనబరిచిన తెలంగాణ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుపై 3-1తో గెలుపొందింది. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన కమ్మదనం క్రికెట్ అకాడమీ విద్యార్థినులను ప్రిన్సిపాల్ విద్యుల్లత, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో క్రికెట్ అకాడమీ కోచ్ అబిద్, పీడీ నిరోషా, పీఈటీ నర్మద, రమ్యభార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ఎస్ఐ నవీన్‌రెడ్డి

షాబాద్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్ఐ నవీన్‌రెడ్డ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో షాబాద్-శంషాబాద్ రహదారిపై మాజీ సర్పంచ్ కావలి మల్లేశ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంగిడి భూపాల్‌రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ప్రమాద సూచిక బోర్డులను ప్రారంభించారు. శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం సహకారంతో బోర్డులు ఏర్పాటు చేశామని, యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. గ్రామాల్లో 18 ఏళ్లు కూడా నిండని యువకులు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య, మాజీ వార్డుసభ్యులు శివరాజ్, ఇస్తారయ్య, జంగయ్య, కుమార్, రామకృష్ణ, సాయిలు, సురేశ్, లోహిత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆనంద్, నరేశ్, శంకర్, శ్రీనివాస్, రమేశ్, గోవర్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శివ, నితిన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



షాబాద్-శంషాబాద్ రోడ్డులో బారికేడ్లు ప్రారంభిస్తున్న ఎస్ఐ నవీన్‌రెడ్డి, నాయకులు

బాలంపేటకు పీహెచ్‌సీ మంజూరు

దౌల్తాబాద్: మండలంలోని బాలంపేట గ్రామానికి రూ. 2.45కోట్లతో పీహెచ్‌సీని మంజూరు చేసినట్లు మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ప్రమోద్‌రావు తెలిపారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డికి బాలంపేట గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు పీహెచ్‌సీ మంజూరు చేయాలని విన్నవించారు. దీంతో సీఎం ఇచ్చిన హామీ మేరకు పీహెచ్‌సీ నిర్మాణానికిగాను నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఆదివారం జారీ చేశారన్నారు. పీహెచ్‌సీ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి

ఎంపీడీఓ మహేశ్‌బాబు



సర్వే వివరాల నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీఓ మహేశ్‌బాబు

దోమ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా చేయాలని ఎంపీడీఓ మహేశ్‌బాబు తెలిపారు. ఆదివారం దోమ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు చేస్తున్న సర్వే వివరాల నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. సర్వే వివరాలను పారదర్శకంగా నిర్వహించినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఆపరేటర్లు ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం, ఎన్యుమరేటర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న బాల్‌రెడ్డి తదితరులు

మోమిన్‌పేట: మండల పరిధిలోని చక్రంపల్లిలో ఆదివారం రూ.10లక్షలతో గ్రామంలోని అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు గ్రామ కాంగ్రెస్ నాయకుడు బాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పనులకోసం రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ నిధులను మంజూరు చేయించారన్నారు. గ్రామంలో మరింత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొగులయ్యకు ఉత్తమ ఎఫ్ఎస్‌సీ అవార్డు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేటకు చెందిన మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మొగులయ్య ఉత్తమ ఎఫ్ఎస్‌సీ అవార్డు అందుకున్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా తెలంగాణ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ సాయికుమార్ చేతుల మీదుగా తాను అవార్డు, ప్రశంస పత్రం అందుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన పట్ల మరింత బాధ్యత పెంచిందని గ్రామ మత్స్య సహకార సంఘ సభ్యులకు మరిన్నీ సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

కుల్కచర్ల: రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ బక్కారెడ్డి, కుల్కచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్ కొండయ్య, కొండయ్య, పెంటమీది వెంకటయ్య, ఆనందం, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



తిర్మలాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నేతలు

వరి కొనుగోలులో నిర్లక్ష్యం వద్దు

వరి కొనుగోలులో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని జిల్లా సహకార సంఘం అధికారి మోహన్ బాబు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కులకచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల వద్ద ధాన్యాన్ని సేకరించిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో బీజేపీ గెలుపు ఖాయం



తాండూరులో మహాయుతి విజయోత్సవ సంబురాల్లో బీజేపీ నాయకులు

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్‌కుమార్

తాండూరు: మహారాష్ట్రలో మహాయుతి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలో బీజేపీ నాయకులు టపాసులు పేల్చి మహాయుతి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం యు రమేశ్‌కుమార్ మాట్లాడారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇండియా కూటమి నాయకులు బీజేపీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేసినా కూటమి గెలవలేకపోయిందని విమర్శించారు. నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రజలు బీజేపీని విశ్వసిస్తున్నారన్నారు. పార్టీపై నమ్మకం ఉంచి మహా విజయం అందించారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అంతారం లలిత, నాయకులు బాలి శివకుమార్, బంటారం భద్రేశ్వర్, రజనీకాంత్, బాలప్ప, హరీష్‌గౌడ్, రాఘవేందర్, దోమ కృష్ణ, చిదిరి ప్రకాశ్, సాయిలు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాధ్యతల నుంచి తప్పించాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం

పరిగి: మధ్యాహ్న భోజన బాధ్యతలనుంచి ప్రధానోపాధ్యాయులను తప్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మధ్యాహ్న భోజనానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల బాధ్యతలతో పాటు మధ్యాహ్న భోజన నిర్వాహణ ప్రధానోపాధ్యాయులకు కష్టంగా మారిందన్నారు. భోజన ఏజెన్సీల పొరపాట్లకు ప్రధానోపాధ్యాయులను బలి చేస్తున్నారన్నారు. గుడ్డు ధర మార్కెట్‌లో ఏడు రూపాయలు ఉంటే ప్రభుత్వం మాత్రం ఐదు రూపాయలు మంజూరు చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన బిల్లులు సకాలంలో రాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మోహజ్‌ఖాన్, వెంకటయ్య, బుచ్చయ్య, బసప్ప, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటరత్నం

పరీక్షలో మంచి మార్కులు సాధించాలి



పరీక్షకు వెళ్తున్న విద్యార్థులతో హెచ్‌ఎం రవి

షాద్‌నగర్: విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని హెచ్‌ఎం ఆవుల రవి సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్)ను ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పరీక్షకు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌ఎం హాల్‌టికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ఏడాదికి రూ.12వేలు నాలుగేళ్ల పాటు అందజేస్తుందన్నారు.

కురుమ సంఘం నూతన కమిటీ

కుల్కచర్ల: కుల్కచర్ల మండల నూతన కురుమ సంఘం అధ్యక్షుడిగా భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం కుల్కచర్ల మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపల్లి రాములు, ఉపాధ్యక్షుడిగా శ్రీనును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కుల్కచర్ల మండల పరిధిలోని కురుమ సంఘం అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని పేర్కొన్నారు. గొల్లకుర్మలకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీని ఎంపిక చేస్తున్న జిల్లా నాయకులు

ఎన్ఎంఎంఎస్ అర్హత పరీక్ష రాసిన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న టీవీవీ నాయకులు

దుద్యాల్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) అర్హత పరీక్షను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు రాశారు. ఈ సందర్భంగా విద్యార్థులను తాండూర్‌లోని ఓ పాఠశాల వద్ద తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపాల్, చంద్రశేఖర్, మల్లయ్య అభినందించారు. అనంతరం వారు మాట్లాడారు. విద్యార్థులు ఈ పరీక్షలో అర్హత సాధిస్తే డిగ్రీ చదివేంత వరకు స్కాలర్ షిప్ మంజూరు చేస్తారన్నారు. ఈ పరీక్ష వ్రాసిన విద్యార్థులందరూ అర్హత సాధించాలని వారు ఆశీర్వదించారు.